# ఆడలేక మద్దెల వోడని

ఆమెజోలికి వెళ్లకండి. మానసిక అనారోగ్యంతో అవస్థ పడుతున్నది. యేదో బంధుపీడవదలక, అందరిళ్లకూ వచ్చి పోతూవుంటుంది. భూతవైద్యునికి చూపిస్తే గాలి సోకింది అన్నాడు. భూతవైద్యం చేయించుకుని మర్యాదగా వుండాలని ప్రయత్నిస్తున్నది, ఆమెని ప్రలోభపెట్టకండి అని విన్నవించుకున్నది ఊర్మిల,

ఊర్మిలభర్త లక్ష్మణరావు హోమియోపతీ చదివి పరీక్షలు వెగ్గి ప్రాక్టీస్ పెట్టుకుని, త్వరగానే పేరూ డబ్బూ సంపాయించాడు, విజిటర్స్ రూమ్‌లో పేషంట్సునిండిపోగా, అతని హానిమాన్ హాల్ మందులషాపులో, క్యూలో నిలబడి మందులో కొనే వారు కనిపిస్తారు,

ఊర్మిలతో పెళ్లి జరుగుతున్న రోజునే, పెళ్లిపందిలిలోనే, అందమైన పరిమళని. నిండైన విగ్రహాన్ని చూచాడు. పరాకు, చంచలత్వం గమనించి,

మానసిక వ్యాధి యెటాక్ చేసినట్టున్నదే. అచేతనలోనే వున్నది, ముదరకముందు ట్రీట్‌మెంట్ యిస్తేనయమై పోతుంది అని ఆశించాడు,

లక్ష్మణరావు పెళ్లిఅయి ఐదేళ్లయింది. సంతానమూ కలిగింది, పరిమళవచ్చి, పిల్లల్ని ముద్దుజేసి ఆడించి వెళ్తూవుండేది. వాళ్ళకి ఆటవస్తువుని కొనితెచ్చి యిచ్చేది. చెల్లివరసైన ఊర్మిలకి పూరగాయలు పెట్టి, తీపివంటకాలు చేస్తుంది. మంచి వంటిరంగు, కనుముక్కుతీరూవున్నాయి పల్చని చీరా జాకట్టూ కడుతుంది, జడవిప్పి జుట్టుముడేసుకోటం గూడా

సొగసుగా వుంటుంది నవ్వుతూ మాట్లాడుతుంది హాస్యాలాడు తుంది.

భర్తలక్ష్మణరావుకి కొసవెర్రివున్నదేమోనని వూర్మిలకి అనుమానం కలిగింది, అతను మాటాడేతీరు, చేసేపనులు, నవ్వు తెప్పిస్తాయి, తులుకుతూ తిరిగుతూ అడపేషంట్సు చెప్పేబోది వింటాడు వాళ్లు మర్యాద పాటించక మాటాడితే, సంతోషించి ప్రోత్సహిస్తాడు అంతటితోవూరుకోక విరామ సమ యంలోవూర్మిలతో ఆముచ్చట అభినయిస్తూ చెపుతాడు, నవ్వు తాడు అయ్యో! వూర్మిలా! ఆమెకి పెళ్లి అయి పదేళ్లయినా పిల్లలు కలగలేదుట పిల్లలు కలిగేట్టు చూడండీ అని యేడుపు అందుకుంటుంది నేనా కలిగేట్టు చేసేది మొగుడికి తీర్థమిప్పిస్తే సరిపోలేదూ?

ఊర్మిలా నవ్వుతూనే గుర్తు చేస్తుంది,

మీపేషంట్సు మీరూ పరసాలాడుకుంటే ఆడుకున్నారు గానీ, పరిమళతో ఆడకండి. చనవీయకండి. పైకి బాగానే కనబడుతున్నా జబ్బు మనిషే అలివిగాదు. బంధువు అని మంచిగా నేర్పుగా సెగ్గు కొస్తున్నా మా మెతో,

ఊర్మిలా! అని పొలికేకపెట్టాడు లక్ష్మణరావు

ఆరోజున కొళాయి నీరురాలేదు. టాంకర్‌కి ఫోన్‌చేతా మంటే కరెంట్ తీసేశాడు. ఊర్మిల బోరింగ్ పంపులో బిందెడు నీళ్లు పోసి కొట్టగా కొట్టగా నీళ్లు పైకివచ్చినై. కొళాయిచుట్టూ నిలబడి వున్న చుట్టాలు చప్పట్లు కొట్టి, ముఖావింత చేసుకుని, సంతోషించారు.

నీళ్లు వచ్చినై, వచ్చినై, బతికాం. స్నానాలాడకుం డానే, నిన్న కట్టిన గుడ్డలతోనే పెళ్లికి హాజరు కావాలేమోనని భయపడ్డాము అని తాము అందుకుని నీళ్లుకొట్టుతూ బిందెలు బకెట్లలోకి పట్టుతున్నారు

ఊర్మిళ మరిది కొడుకు పెళ్లి రాత్రి తొమ్మిదిటికి అ రాటిచు ధ్యాన్న మే విందు. రాత్రి విందు కాఫీ ఫలహారాలు అందిస్తారు ఆడ పెళ్లివారు మగ పెళ్లివారు అలంకరించుకుని వెళ్ళమే. పెళ్ళివారిల్లు దూరం, బస్సు యేర్పాటు చేశారు వస్తుంది. అది మగపెళ్లివారే యేర్పాటు చేసుకోవాలి పెళ్ళికొడుకు వేపువారు లక్ష్మణరావింట్లోదిగారు.

ఊర్మిల వరుగెత్తి కెళ్ళింది. యేమిటి? అట్లావున్నారేం వెనక పోలీసులు తరుముకోస్తున్నారా? కూనీ చేశారా యెవరి నైనా? పెదిమలూ మొహం తెల్లబడ్డాయే? గదిలో దాచికాపా డాలా? లేరనిచెప్పాలా? అన్నది లక్ష్మణరావు కెదురుగా నిలబడి.

నీవేళాకోళం చాలుగానీ, ఇంటికి రాలేదూ ఇంట్లోలేడని చెప్పాలి అని వుత్తరీయంతో మొహం అద్దుకున్నాడు.

యెవరితో చెప్పాలీ? ఇల్లుసోదా చేయాలవరూ? పెళ్ళినా డుగూడా వేళాకోళం చేయరాదా? వాకిలివంక చూసింది, వరి మళవస్తుంది వంపించేయాలి అన్నాడు వేడికోలుగా

వైద్యం చేస్తానని మాలిమి చేసుకున్నాడు అన్నంతా అయిందీ? కథ యెంతదూరం నడిచిందోనన్నట్టు చూసింది ఊర్మిల

యేంకాలేదు నీకు మరీ అనుమాన మెక్కువ అనుమా నం మనిషివి గుణ్ణాన్ని కట్టెయ్ అన్నాడు తనుచాలాపెద్ద మనిషి నన్నట్టు పోజుపెట్టాడు.

అయ్యో గంటలతరబడి, ధమసులు తెగేట్టు, వున్నవీ మన్నవీకలిపి అరుస్తుందనీ, ఎరువుతీసేస్తుందనీ, దాపరికం లేకుండా చెప్పానే, నాపుపదేశం మీచెవిలోదూరలేదే! అని వాపోయింది.

యేమని అరుస్తుందని అడిగితే నువ్వు చెప్పలేదు

హవ్వ! అవన్నీ నేను కంఠస్థం చేయలేదండీ కిలుపేరు, దెవ్వటం పేరు, ప్రబంధకావ్యంగూడా వినిపించాల్నా మీరే చేసుకోవచ్చునే అవనీ యెన్ని గుర్తుంటాయోచూడాలి.

అదేనేను చేసినపని, మానసికవ్యధయేమిటో విందామని ట్రీట్ మెంట్ తీసుకోమన్నా నాకేమీ యివ్వకూర్లేదన్నా, తీసుకుంటానన్నది ట్రీట్ మెంట్మొదలెట్టి పదిరోజులైంది, సెన్సులేకండా మొండిగా వాగుతుంది అని ఆగాడు.

అయ్యోయ్యమన కన్న తెలివిగానే మాట్లాడుతుంది సెన్సెం దుకూ గాలిసోకిందిగాదూ అనివిడ్డూరమభినయించింది, యెం దుకనో ట్రిగ్గర్నొక్కినట్టు, ఆపకుండావాగుతూ అరుపుల్లోకి పోయింది అన్నాడు విచారరగా

అది తెలిసిత సంగతే యేదో గ్రహిస్తానన్నారు గ్రహిం చాలా అన్నది నవ్వాపుకుంటూ,

ఆ తెలిసిపోయింది తననెవరూ గౌరవించరు, లెక్క చేయరు మంచిచెపితే వినిపించుకోరు ప్రేమగా మాట్లాడరు అందరికీనన్ను చూస్తే యేదో వెక్కిరింత అనుకుంటుంది అదీ బాధ. అంటే న్యూనత పీడిస్తున్నాది.

అందుకని మీరు గౌరవించి ప్రేమగా మాట్లాడారా? అదేనా వైద్యం?

అలాచేస్తే ఒక్కడన్నా గౌరవిస్తున్నాడను కుంటుంది. ఆన్యూనత వదిలిపోతుంది అని తలచాను. అయ్యో! యెక్కడికి పోయినా వెంటబడింది పక్కనే నిలబడి కల్పించి అబద్ధాలు చెప్పేది. కొట్లో అప్పు పెట్టి తనక్కావాల్సినవి తెచ్చుకున్నది. ఇంస్తానని నేను చెప్పింది అన్నాడు అడివి మనిషిలాగా

ఆవ్యాధి అంటు వ్యాధేమో మీకంటు కున్నదేమో ఆమెకు తగ్గదేమో. వైద్యంలో అదొకభాగంగా అవన్నీ తీర్చేయక పోయారూ? అన్నది

నేపెటకారాని కేంలే. ఊలగ్నానికే తనపెళ్ళినాతో జరగబో తున్నదని పుకారు పుట్టించింది. మంచిచీరా రవికకట్టి నగలు పెట్టుకుని వస్తున్నది అన్నినగలెక్కడివో, ఇదివరకు లేవే. అన్నాడు ఆశ్చర్యంగా బంధువుల నడుగుతుంది నమ్మబలుకు తుంది పెళ్లియైగియగానే యిచ్చేస్తానంటుంది. పాపం నోరు విప్పి అడుగుతున్నది కాసేపేగదా అని అరువిస్తారురు బంధులు ఆమెముఖాన వెలిగేవర్చాస్సు చూసే నమ్మేసారు

వాళ్లనగలు వాళ్లిను తీసుకోమను పెళ్లిసందడిలో పోతాయేమో, నాకిచ్చానంటుందేమో, వెలవెలపోతూ దొడ్డివాకిలి వేపువరుగెత్తి మాయమైనాడు

భర్త పెళ్లినవేపేచూసింది వూర్మిల నెచెపితేచేదైంది, ఇగో. తానేదో ఘనవైద్యుడననీ! రసికుడననీ, దయానిధిననీ, వుదారుడననీ అనుకుంటారు, అనితల ఆడించి, మెటికలు విరిచి విసుక్కుని, కొళ్లాయికొట్టాలని అటు వెళ్ళిపోయింది,

ఆనాడు ఫలహార సమయంలోగానీ, ఆడపెళ్లివారిచ్చిన విందులోగానీ, రాత్రిజరిగిన పెళ్లిసందడిలోగానీ లక్ష్మణరావు కంటబలేదు ఊర్మిలకి.

బంధువులను, మిత్రులను, తెలిసినవారినీ పలకరిస్తూ సరదాగా గడిపింది పెద్దమనుషులూ, మర్యాదలూ వేడుకలూ, హాస్యాలూ సంబరం చూసి ఆనందించింది.

పెళ్లిలో పరిమళ అందరితో కలిసి మెలిసి తిరుగుతూ కనిపిస్తూనేవున్నది. ఆడపెళ్లివారితో తిరుగుతూ వడ్డనా చేసి. ది కాని పరిమళకళ్లు వెతుకుతూనే వున్నాయి ఊర్మిల అండతే అడగనే అడిగింది.

యెక్కడికెళ్లాడు లక్ష్మణ్ పెళ్లిలో యెక్కడా కానారాలేదే; మగపెళ్లివారుగాపాల్గొవద్దూ? చదివింపులప్పుడూ కనవడలేదే నువ్వేక్కడైవేచదివిస్తూ కనిపించావు యెక్కడికి పంపించావు?

నేవంపటమెందుకూ? నీతో చెప్పేపెళ్లిఘండాలి అగ రకాలవ్యాధులూ, రోగాలూ కుదర్చగలనని ధీమావున్నదాయ

వకు అలాగేకుదిర్చి చూపాడు గూడానూ ప్రాణంమీదికి వచ్చి నవాళ్లవరో వక్కవూరికి రమ్మని పిలుచుకెళ్ళవుండాలి కింద పెట్టారేమో రోగిని పెళ్లిసంబరం వేడుకలా ముఖ్యంగాదు వైద్యమేముఖ్యమని వాడిస్తాడు పబ్లిసిటీ, ప్రాపగాండ గూడా చేయిస్తాడు అన్నది సీరియస్గా.

పరిమళ కళ్లు పెద్దవిచేసిచూసింది.

మాసాలుగడిచినై రుతువులు మారినై వర్షఋతువువెళ్ళి పోయింది. ఆకాశం నిర్మలమైంది నల్లమేఘాలూ పురుములు మెరుపులూలేవు శరద్రుతువు గడుస్తున్నది చంద్రుడు నీలంగా చల్లగా కనిపిస్తున్నాడు.

పల్చనిదుప్పటి కప్పుకుని మంచంమీదపడుకుని టార్ లైట్ వెలుగులో తెలుగు వారపత్రికలోని ధారావాహిక నవల చదువుతున్నది ఊర్మిళ మంచంపక్కగా వాలుకుర్చీలో లక్ష్మణరావున్నాడు. వైద్య పత్రిక చదువుతున్నాడు. అది మాసపత్రిక, హోమియోవైద్యంలలో ఘటికులు పత్రికస్థాపించి నడుపుతున్నారు. హోమియోపతీ యెంతవరకు ప్రగతి సంపాయించిందీ వ్యాసాలు పడతాయి. యే యేదీర్ఘరోగాలు గూడా క్యూర్ చేయగలుగుతున్నారు,

లక్ష్మణరావు నిదానంగా చెప్పటం మొదలెట్టాడు

పరిమళవచ్చి నీదగ్గరుంటుంది. నువ్వామెను యిరిటేట్ చేయక ప్రేమగా గౌరవంగా ముద్దుగాచూడాలి పాతవన్నీ గుర్తుచెస్తూ, గిలిచెసి, దెప్పి నొప్పి కలిగించరాదు.

అంతవరకూ వచ్చింది వైద్యం? ఆమె ఆత్మీయులామెను కనిపెట్టివున్నారు చెట్టంతవైద్యులు మీరున్నారు. యోగక్షేమం తెలుసుకుంటూ వుంటారునాతో అవసరమేమిటి? ఇక్కడికెందుకొస్తుంది? భర్త వేపు చూడనేలేదు. పత్రికతొలగించలేదు.

పరిమళను కనిపెట్టుకుని వున్నవారామెను కవ్విస్తూ యిరిటేట్ చేస్తూ జబ్బునయం గాకుండా వుండేట్టు చూస్తున్నారు. అని ఆగాడు

మీవైద్యం పనిచేయలేదూ? పవర్ హెచ్చించక పోయారూ వచ్ఛం, పానం అన్నీ చూస్తున్నారుగా అన్నది,

అసలామె మందులేవాడు కోటంలేదు కిటికీలోంచి చెట్ల మీదపడేట్టువిసిరేస్తుంది. ఓసారి నామొహం మీదికే విసిరేసింది వాళ్లు శ్రద్ధతీసుకోటంలేదు గుర్తుచెప్తే. పెద్దగానవ్వి, సీసాడు మాత్రలూ ఒకరోజేవాడేసి, నయమైంది, అనిపెత్తనాలకెళ్ళింది బంధువులయిళ్ళకెళ్లి వాళ్లుపెట్టింది తిని కాఫీతాగి. అవపచ్చారం చేసి, వచ్చి జామతిని పెద్దగా అరవటం మొదలెట్టగానే, బంధువులు భయపడి బండిమాటాడి అందులో పరిమళనుంచి తోడు తెచ్చిదింపుతున్నారు మామాటవినదు అని తమనిర్దోషిత్వం వెల్లడించారు, అంతటితోవూరుకోక, నువే పరిమళ దగ్గరుండి వేళకన్నీ చేసి తినిపిస్తూమందిచ్చుకో మేము పోతాము కాలు కాలు కింద బెట్టదు ఇటు చెంబటు పెట్టను తిండికి తమ్మురాజూ. పనికిపోతరాజూ అని నవ్వారు.

వాళ్లు చెప్పినట్టే ఆచరించకపోయారూ? అని దీర్ఘం తీసింది ఊర్మిళ పత్రిక అవతలుంచలేదు,

లక్ష్మణరావుకి కోపమొచ్చింది యేమిటి నీవనేది ఊర్మిళ మెంటల్ డిసీజున్న రోగికినేను వంటచేసి పెట్టిదా? కానీ నేనుంటే చేసుకుతింటుందేమోనని చూశాను, అన్నంమాడ్చేసి నాయెదుట పెట్టి, నువ్వుతిను నేను తినలేను అన్నది బజ్జీలు వేసి అన్నంలాగా తినేసింది వేళపాళాలేకుండా పిగ్గువడుతూ బెడ్‌దులిపి, ఎక్కడులిపివేశా అని నవ్వుతుంది అనివిసుక్కున్నాడు,

ఊర్మిళ నవ్వు అపుకున్నది. నయమౌతుందిగా. జాబ్ చేసుకుంటుంది శలవు పెట్టిందన్నారు మీకు పేరొస్తుంది. వెంటనే అన్నాడుభర్త. సెలవేమిటి? జాబ్ వదిలేసింది. నేను రిజైన్ చేయించానుట నామీద నేరంమోపింది. ఇంటిఖర్చులు పెరిగినై అద్దెపెంచారు. అవన్నీ నువే అచ్చుకోవాలంన్నారు వాళ్లవాళ్లు ఇంటి వారామెతో వేగలేక యిల్లు ఖాళీచేయమంటున్నారుట నేను ప్రాక్టీస్‌చేసుకో వద్దా వీళ్లసంగతులు చూడటమేనా నాకు పనే ఆ ప్రాక్టీసూ పడిపోతున్నదీ మెగాడవతో వేరేయిల్లెందుకూ? ఇది స్వంతయిల్లేగా. ఇక్కడుంటుంది. దక్షిణవేపున్న రెండు గదుల్లోవుంటుంది వండుకుతింటుంది. తన ఖర్చులు తను పెట్టుకుంటుంది. నువ్వు కనిపెట్టివుండచ్చు నేను ఫ్రీమెడిసిన్స్ యిస్తాను. అని రాజీబేరం పెట్టాడు మెల్లిగా

ఆహా! అలాగా? అంతనమ్మకం కుదిరిందీ మీరు మోసపోతున్నారని తెలిసిరాలేదల్లే వున్నది తానుపాడౌతూ యితరులను పాడుచేయగలదు పరిమళ బాగుపడదా మనే వుద్దేశమే

లేదు వాళ్ళమ్మ వేగలేకపోయింది చెయ్యలేక మాటలు పడంక చిన్న కోర్సుచూసి పరిమళనందులోవుంచి, కొద్దిసామాను అమిర్చి వచ్చింది. చేతులోవుంచిన డబ్బు పప్పుబెల్లలకింద వాడేసుకున్నది పరిమళ ఆరునెలలైనా అరుదెల్లించలేదు మెయిన్ గేటు బార్లాతీసి వూళ్ళోకెళ్ళిపోయింది మేకలు పశువులూ దొడ్లోబొరబడి మొక్కలు తినేసినై అన్నిటికీ నవ్వుతుందని తల్లికని పెట్టుకునుండాలి లేదా యిల్లు ఖాళీచేయాలని యింటి వారు లాయరుచేత నోటీసిప్పించారు ఇప్పుడు మీరు మరొకవిధమైననోటీసిస్తున్నారునాకు ఆడలేక మద్దెల ఓడని, మీరుగాక నేనుగూడా పరిమళకి చాకిరీ చేస్తూ గౌరవంగా ముద్దుగా ప్రేమగాచూడాలా ఆమెవిచ్చలవిడిగా చేసేఖర్చు పెంచాలా? మీవైద్యమేమైంది హోమియోపతీ పని చేయలేదా నేనుపనిచేయాలా? హాస్పటల్లో అడ్మిట్ చేద్దామనీ, ఒకనర్సుని యెంగేజ్ చేద్దామనే ఆలోచనరాలేదా? నేనుచేయాలా? నాకు జీతమిస్తారా? చూస్తున్నా ఆమెకు తగ్గుతున్నదా మీకెక్కిపోతున్నదా? అంత నమ్మకమా తగ్గుతుందనీ అంటూనే పత్రిక కిందబడేసి బెడ్ దిగి వెళ్ళిపోయింది పూర్ణిమ

కరెంట్ కట్ అయింది రూమ్ వేడెక్కసాగింది లక్ష్మణ రావు చీకట్లోకి శూన్యంలోకి చూస్తు వుండిపోయాడు.

-**-

కథా నిలయం
శ్రీకాకుళం